vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను — వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 65 ఆదివారం , ఏప్రిల్ 05, 2026 , పేజీలు -08 వెల : 2 /-

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

**రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి**

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు**

**6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన**

**అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మిగతా2లో...



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**● సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు ● కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**తిరువనంతపురం, 04 :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న మిగతా2లో...



# గడవు ముగుస్తోంది...

**- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక**

**వాషింగ్టన్,ఏప్రిల్ 04 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, మిగతా2లో...

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

**రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం:తీవ్రంగా ఖండించిన హరీష్ రావు**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల మిగతా2లో...

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

**● పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక ● క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక ● రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్**



**హైదరాబాద్, 04 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. మిగతా2లో...

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**● బావిలోకి దూసుకెళ్లిన కారు ● ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**



**ముంబై,ఏప్రిల్ 04 :** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళుతుండగా వారిని మృత్యువు కబళించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన మిగతా2లో...

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**- ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు**

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. మిగతా2లో...

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**



2లో

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

**● బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్**

**● అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్‌ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూ టర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. మిగతా2లో...

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరపున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరపున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్వాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక ప్రక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా గెలుపొందారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు.

మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పై సీఎం మౌనం ఎందుకు?

**- ఫీజుల నియంత్రణ బిల్లుపై..**

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎందుకు పెట్టటం లేదు? : కల్వకుంట్ల కవిత**




**హైదరాబాద్,ఏప్రిల్ 04 ల:** కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేం దుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమెందుకని నిలదీశారు. మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించినప్పుడు లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.ముసాయిదా బిల్లు సిద్ధమైన తర్వాత కూడా భారీ ఎత్తున కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాయని గుర్తు చేశారు. సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. ఫీజుల దోపిడీ కారణంగా సామాన్య కుటుంబాల జీవితకాలపు పొదుపు మొత్తం హారతి కర్పూరంలా కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**నేడు సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం**

సింగరేణి సంస్థను కాపాడేందుకు తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. బంజారా హిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ, సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు, అలియాస్ పేర్ల అంశం, కారుణ్య నియామకాలు, సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# గడవు ముగుస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది.గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**వరంగల్,ఏప్రిల్ 04 :** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు-66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి)

సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటు న్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు‘ అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# లుక్కు కోసం కాదు లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో

**పస్రా ఎస్సై తాజుద్దీన్**
**హెల్మెట్ ధరించడం అనేది ఒక చట్టం మాత్రమే కాదు అది మన జీవితాన్ని కాపాడే ఒక కవచం**




**ములుగు జిల్లా(ప్రతినిధి) వార్త పత్రిక** రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోతూ ఉన్న నేపథ్యంలో పస్రా ఎస్సై తాజుద్దీన్ ఈ నినాదం ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్నారు లుక్కు కోసం కాదు లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో" అనే ఈ నినాదం హెల్మెట్ ధరించడం యొక్క ఉద్దేశ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది హెల్మెట్ ధరించడం వలన మన ప్రాణాలను కాపాడుకోవచ్చు రోడ్డు ప్రమాదాలలో తలకు తగిలే గాయాల వలన మరణాలు సంభవిస్తాయి. హెల్మెట్ ధరించడం వలన ఈ ప్రమాదాల నుండి మనలను రక్షించుకోవచ్చు కాబట్టి మన జీవితాన్ని కాపాడుకోవడానికి మన కుటుంబం కోసం హెల్మెట్ ధరించడం ఒక బాధ్యతగా భావిద్దామని తెలిపారు

# బాలికల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

**హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై పోస్టర్ ఆవిష్కరణ**




**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4:** బాలికల ఆరోగ్య పరిరక్షణ దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల్లో గర్భాశయ (సర్వైకల్) క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9 నుంచి 14 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా బాలికల ఆరోగ్యం పట్ల కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఈ కార్యక్రమానికి ప్రేరణగా నిలిచిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను, తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వేణు గౌడ్, జనరల్ సెక్రటరీ దివాకర్, అడ్డు సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికిప్రజా సమస్యలు పరిష్కరించాలి ,సిపిఐ



**వార్తాపత్రిక,నారాయణపేట జిల్లామక్తల్** లోనిప్రజా సమస్యలు పరిష్కరించాలని నిరుపేదలైనటువంటి వారందరికీ ఇళ్ల స్థలాలు ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి టి నర్సింలు అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు మక్తల్ పట్టణంలోని ఎల్లమ్మ కుంట వీధిలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న వారందరికీ చాలామందికి ఇళ్ల స్థలాలు లేవని ఇళ్ల స్థలాలు ఉన్న ఇల్లు రాలేదని పెన్షన్స్ రాలేదని వారన్నారు రాష్ట్ర ప్రభుత్వము పేద ప్రజలందరి గుర్తించి వారందరికీ ఇళ్ల స్థలాలు ఎన్నో పెన్షన్స్ ఇవ్వాలి ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వము కార్పొరేటు శక్తులకు అనుకూలంగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మికులకు రైతులకు హక్కులను కాలరాసే విధంగా చట్టాలను తీసుకొని వస్తుంది నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాలను ప్రజలు ఆహ్వానిస్తున్నారు ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారు. శ్రేయోభిలాషులు వ్యాపారులు అందరూ తమ వంతుగా ప్రజా పోరాటాలకు పార్టీకి చేతనిచ్చి విరాళాలు ఇవ్వగలరని విజ్ఞప్తి ఇట్టి కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు సరోజమ్మ నారాయణమ్మ కొండయ్య పద్మ మా దేవమ్మ సుజాత నర్సింగమ్మ సుశీలమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..



**వార్తాపత్రిక,,4/4/2026/నారాయణపేట జిల్లామక్తల్ మండలం:** జక్లేర్ ఉపమండల హిందూ సమ్మేళన కమిటీ కోశాధికారి రాఘవేందర్ గౌడ్. హిందూ సమాజాన్ని చైతన్యపరిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలుపాలని ఉద్దేశంతో జక్లేర్ లో ఏప్రిల్ 5న జరుపబోయే హిందూ మహాసమ్మేళనాన్ని జక్లేర్ ఉప మండలంలోని గుడిగండ్ల, జవలాపూర్ మాధన్ పల్లి, సామాన్ పల్లి, రామసముద్రం, జక్లేర్, మంతన్ గౌడ్, గొల్లపల్లి, టేకులపల్లి,కాచివార్, నర్సిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ నాయకులు నర్సిరెడ్డి గారు, కావలి వెంకటేష్, రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్,విష్ణువర్ధన్ రెడ్డి,వేరేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# జనహితమే కమల వికాసం...!!

## ప్రపంచంలో అగ్రశ్రేణి రాజకీయ శక్తిగా బీజేపీ ప్రస్థానం




**వార్తాపత్రిక, హైదరాబాద్, ఏప్రిల్ 4:** భారతీయ రాజకీయాల్లో ఒక మహత్తర మార్పుకు నాంది పలికిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రస్థానం, ఒక సాధారణ పార్టీ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగి నిలిచిందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, డా. దాసి నాగరాజు అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ "జనహితమే -- కమల వికాసం" అనే సిద్ధాంతంతో ముందుకు సాగిన ఈ పార్టీ, నేడు దేశ రాజకీయ దిశను నిర్దేశించే స్థాయికి చేరుకుందన్నారు. ఈ ప్రయాణం ఒకరోజులో సాధ్యపడలేదని, ఇది దశాబ్దాలపాటు సాగిన కఠిన కృషి, సిద్ధాంతపరమైన నిబద్ధత, వేలాది కార్యకర్తల అంకితభావానికి ఫలితమన్నారు. 1951లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ రూపంలో మొదలైన ఈ ఆలోచనా ప్రయాణం, దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యామ్నాయ శక్తిని సృష్టించిందన్నారు. అప్పటి పరిస్థితుల్లో జాతీయత, సాంస్కృతిక విలువలను ముందుకు తీసుకువచ్చిన ఈ ఉద్యమం, క్రమంగా ప్రజల్లో బలమైన పునాదిని ఏర్పరచుకుందన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన "సంపూర్ణ మానవతావాదం" సిద్ధాంతం పార్టీకి దిశానిర్దేశం చేసిందన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలనే ఆలోచన, బీజేపీ సిద్ధాంతాలలో కీలక భాగమైందని కొనియాడారు. 1975లో దేశంలో విధించిన అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా నిలిచిందని, అదే సమయంలో ప్రజల్లో మార్పు కోసం ఆకాంక్ష పెరిగిందన్నారు. 1977లో జనసంఘ్ సహా పలు పార్టీలు కలిసి జనతా పార్టీగా ఏర్పడినా, భావజాల భేదాలు ఆ కూటమిని ఎక్కువకాలం నిలవనివ్వలేదన్నారు. ఈ నేపథ్యంలో 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వాణి వంటి నాయకుల నేతృత్వంలో భారతీయ జనతా పార్టీగా ఒక కొత్త రాజకీయ శకం ప్రారంభమైందన్నారు. ప్రారంభ దశలో పార్టీ అనేక సవాళ్లను ఎదుర్కొందని, 1984లో కేవలం రెండు లోక్‌సభ స్థానాలకు పరిమితమైన బీజేపీ, తాను నమ్మిన సిద్ధాంతాలపై నిబద్ధతతో ముందుకు సాగి, పరాజయాలను పాఠాలుగా తీసుకుని, ప్రతి దశలో తనను తాను పునర్నిర్మించుకుంటూ ఒక శక్తిగా ఎదిగిందన్నారు.

1990లలో దేశ రాజకీయాల్లో జరిగిన మార్పులు బీజేపీకి కొత్త అవకాశాలను తెచ్చాయని, లాల్ కృష్ణ అద్వాణి చేపట్టిన రథయాత్ర దేశవ్యాప్తంగా పార్టీకి విశేష గుర్తింపును తెచ్చిందని, ప్రజల్లో జాతీయత భావాన్ని పెంపొందిస్తూ, పార్టీకి విస్తృత మద్దతును సమకూర్చిందన్నారు. ఈ దశలో బీజేపీ కేవలం ఒక పార్టీగానే కాకుండా, ఒక భావజాల ఉద్యమంగా మారిందన్నారు.

బీజేపీ ఎదుగుదలకు ఆధారమైన మూడు కీలక స్తంభాలు

సిద్ధాంతాల పట్ల అచంచల నిబద్ధత:

హిందుత్వం, జాతీయత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ వంటి అంశాలను కేవలం నినాదాలుగా కాకుండా ఆచరణలో చూపించడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పొందిందన్నారు.

ప్రజలకు చేరువైన నాయకత్వం అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మృదుస్వభావ నాయకత్వం నుంచి నరేంద్ర మోదీ వంటి దృఢ సంకల్ప నాయకత్వం వరకు పార్టీకి స్పష్టమైన దిశ లభించిందని, కార్యకర్తల అంకితభావం గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ బలంగా నిలవడానికి పునాది అయ్యారని అన్నారు. 1998 నుంచి 2004 వరకు అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశ అభివృద్ధికి పునాది వేసిందని, పోఖ్రాన్ అణు పరీక్షలతో భారతదేశాన్ని అణు శక్తిగా ప్రపంచానికి పరిచయం చేయడం, గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ద్వారా రహదారి వ్యవస్థను విస్తరించడం, టెలికాం రంగంలో సంస్కరణలతో కమ్యూనికేషన్ విప్లవానికి శ్రీకారం చుట్టడం వంటి నిర్ణయాలు దేశాన్ని కొత్త దిశగా నడిపించాయన్నారు. 2004లో పార్టీ ఓటమి చెందినప్పటికీ, అది బీజేపీకి ఒక మలుపు మాత్రమే అయిందని, ఈ కాలంలో పార్టీ తన లోపాలను గుర్తించి, కొత్త వ్యూహాలతో ప్రజల్లోకి వెళ్లిందని, ఈ పునర్నిర్మాణ దశ, భవిష్యత్తు విజయాలకు పునాది అయిందన్నారు. 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ చరిత్రాత్మక విజయాన్ని సాధించిందని వ్యక్తం చేశారు. 282 సీట్లతో కేంద్రంలో పూర్తి మెజారిటీ సాధించడం ద్వారా పార్టీ కొత్త యుగాన్ని ప్రారంభించిందని, ఇది కేవలం ఎన్నికల విజయం మాత్రమే కాదు, ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచిందన్నారు.

మోదీ నాయకత్వంలో దేశంలో అమలు చేసిన పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ముందుకు సాగాయని, స్వచ్ఛ భారత్ ద్వారా పరిశుభ్రతపై అవగాహన పెరిగిందన్నారు. డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతికత ప్రజలకు చేరువైందని, మేక్ ఇన్ ఇండియా ద్వారా పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం లభించిందని, జనధన్ యోజన ద్వారా కోట్లాది ప్రజలు బ్యాంకింగ్ వ్యవస్థలో చేరారన్నారు. 2019లో మరింత భారీ మెజారిటీతో తిరిగి అధికారంలోకి వచ్చిన బీజేపీ, దేశంలో తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచిందని, కోవిడ్ వంటి సంక్షోభ సమయంలో తీసుకున్న నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలు, దేశ రక్షణలో దృఢ వైఖరి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయన్నారు. 2024లో ఎన్డీఏ కూటమి మూడోసారి అధికారంలోకి రావడం, బీజేపీ ప్రస్థానంలో మరో కీలక ఘట్టంగా నిలిచిందని, ఇది పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. నేడు బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు -- అది ఒక భావజాలమని, ఒక ఉద్యమం, ఒక జాతీయ శక్తి, గ్రామీణ ప్రాంతాల నుంచి అంతర్జాతీయ వేదికల వరకు తన ప్రభావాన్ని విస్తరించిన ఈ పార్టీ, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్ పై స్పష్టమైన దృష్టితో, కొత్త లక్ష్యాలతో బీజేపీ ముందుకు సాగుతోందని, 2029లో కూడా విజయాన్ని సాధించి కొత్త చరిత్ర సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. "భారతమాత బిడ్డలుగా గర్విద్దాం... సమాజ హితం కోసం కృషి చేద్దాం... అభివృద్ధి యాత్రలో భాగస్వాములం అవుదామని తెలంగాణ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, డా. దాసి నాగరాజు పిలుపునిచ్చారు.

# పోరాటాలు కలిగిన పార్టీ 'సిపిఐ'

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్




**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4:** సిపిఐ పార్టీ చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగానే జగద్గిరిగుట్టలో పేద ప్రజలు గుడిసెలు వేసుకుని నివాసం ఏర్పరచుకుని జీవించే అవకాశం పొందారని అన్నారు. నేడు ఈ ప్రాంతం మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవడానికి సిపిఐ పార్టీ కృషే కారణమని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఇక్కడ నివాసం ఏర్పరచుకున్న కొత్తవారికి జగద్గిరిగుట్ట చరిత్ర తెలియకపోవడంతో, ఆ చరిత్రను ప్రజలకు తెలియజేయడం ముఖ్యమని చెప్పారు. ఇక సిపిఐ ఆధ్వర్యంలో బస్తీ దవాఖాన ఏర్పాటు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ స్థాపన, రోడ్డు విస్తరణ, శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాల్ రక్షణ, పరికి చెరువు పరిరక్షణ, జగద్గిరిగుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల రక్షణ వంటి అంశాలపై పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించామని తెలిపారు. రాబోయే రోజుల్లో బస్ డిపో ఏర్పాటు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు స్థాపన, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం, క్రీడా మైదానం ఏర్పాటు వంటి ప్రజా అవసరాల కోసం పోరాటాలు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, యువజన నాయకులు వెంకటేష్, శాఖా కార్యదర్శులు సహదేవరెడ్డి, వీరస్వామి, కొండయ్య, కె.వెంకటేష్, సిపిఐ నాయకులు సత్యనారాయణ, రాజు, ఇమామ్, సామెల్, రామ్ రెడ్డి, బాలరాజు, రామచంద్రారెడ్డి, వెంకటాచారి, బిక్షపతి, సంతోష్, నరసింహ, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన గౌరవం -- సమాజ సేవకు జాతీయ గుర్తింపు

## విజయవాడలో టీ ఎస్ ఆర్ సన్మానం వడ్డెర సమాజానికి గర్వకారణం



**వార్తాపత్రిక, విజయవాడ, ఏప్రిల్ 4:** సమాజ సేవలో విశేష కృషి చేసి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన విజయవాడకు చెందిన ప్రముఖ సేవా కార్యకర్త తిరుపతి శ్రీనివాసరావు కి కేంద్ర పోస్టల్ శాఖ ?5 పోస్టల్ స్టాంప్ విడుదల చేయడం విశేష గౌరవంగా నిలిచిందని జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ అన్నారు. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని టి ఎస్ ఆర్ ని ఘనంగా సత్కరించారు. ఏపీ బీసీ నాయకులు బీసీ రమణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, యువజన అధ్యక్షులు వేముల భరత్, స్థానిక సర్పంచ్ గండికోట సీతయ్య ఇతర నాయకులు హాజరయ్యారు. సమాజ సేవను జీవిత లక్ష్యంగా మార్చుకొని అణగారిన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తిరుపతి శ్రీనివాసరావు కి కేంద్ర పోస్టల్ శాఖ విడుదల చేసిన పోస్టల్ స్టాంప్, వారి సేవలకు దేశవ్యాప్త గుర్తింపుగా నిలిచిందని జాతీయ వడ్డెర సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ, "నేడు మనందరికీ గర్వకారణమైన చారిత్రక క్షణమని, సమాజ సేవలో నిస్వార్థంగా కృషి చేస్తున్న టీ ఎస్ ఆర్ కి పోస్టల్ స్టాంప్ రూపంలో గుర్తింపు లభించడం ఎంతో అరుదైన ఘనత అన్నారు. దేశంలో కొద్దిమందికే దక్కే ఈ గౌరవం వారి సేవా స్ఫూర్తికి నిదర్శనం" అని అన్నారు. "ఇది వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని, మొత్తం వడ్డెర సమాజం గర్వించాల్సిన గొప్ప సందర్భమని, సమాజ హక్కుల కోసం పోరాడుతూ, ఎన్నో కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు టీ ఎస్ ఆర్" అని కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేవ చేస్తే గుర్తింపు తప్పకుండా వస్తుంది నిస్వార్థ కృషి చరిత్రలో నిలుస్తుందని, టి ఎస్ ఆర్ కృషి వల్ల అనేక సమస్యలు పరిష్కారం పొందాయని, పేద కుటుంబాలకు న్యాయం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం తమకు గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, వారి సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ, దేశవ్యాప్తంగా వారి పేరు మరింత వెలుగొందాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోదాడలో వడ్డెర ఓబన్న విగ్రహానికి నివాళులు

## పాల్గొన్న జాతీయ వడ్డెర సంఘం నాయకులు



**వార్తాపత్రిక, కోదాడ, ఏప్రిల్ 4:** విజయవాడ పర్యటనలో భాగంగా కోదాడ పట్టణంలో వడ్డెర ఓబన్న విగ్రహానికి జాతీయ వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువత ఐక్యతతో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కోదాడ పట్టణంలో వడ్డెర సోదరుల ఆహ్వానం మేరకు జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, యువజన అధ్యక్షుడు వేముల భరత్ తదితర నాయకులు కార్యక్రమానికి హాజరై వడ్డెర ఓబన్న విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు కోదాడ పట్టణానికి చెందిన వడ్డెర యువకులు, కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరై, సుమారు రెండు కిలోమీటర్ల దూరం నుంచే బైక్ ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలతో ఘనంగా స్వాగతించారు. అనంతరం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ, వడ్డెర సమాజం ఐక్యంగా ఉండాలని, కుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ జాగృతిగా ఉండాలని సూచించారు. హక్కుల సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని, రాజకీయ నాయకులు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ జరుపటి రాజు, సంపంగి శంకర్, సినీ దర్శకుడు ఉప్పు రమేష్, జాతీయ సంఘం నాయకులు మల్లె కృష్ణ, గోగుల రమేష్, గుంజ ఆంజనేయులు, జెరిపటి మధు, ఈరిగదిండ్ల కృష్ణ, గుంజ రమేష్, పల్లపు మహేష్, మక్కల బాబు, దేరంగుల రమేష్, కోదాడ పట్టణానికి చెందిన ఉప్పుతోళ్ల శ్రీనివాస్, గుంజ సైదులు, వేముల భాస్కర్, ఓర్సు దుర్గారావు, ఉప్పు తల కోటేశ్వరరావు, బందారు వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొలను హన్మంత్ రెడ్డిని కలిసిన డీసీసీ నూతన కార్యవర్గం

**పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి చేయాలని పిలుపు**



వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4: మెడ్చల్--మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమోదంతో, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా ఎంపికైన సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీలు మొహమ్మద్ జాకీర్, సంతోష్ ముదిరాజ్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీని గ్రామస్థాయి నుండి బలపరచడం, సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, ప్రజా సమస్యలపై చురుకుగా స్పందించడం వంటి అంశాలపై చర్చించారు. పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజల విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, జగన్ ముదిరాజ్, చిన్న రాజు ముదిరాజ్, సజ్జు ఖాన్, రామ్ చందర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు 2500 ఇవ్వాలి



చౌటుప్పల్,ఏప్రిల్ 04,(వార్త పత్రిక):శనివారం రోజున పంతంగి గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే పార్టీ ఉద్యమానికి కోసం ఇంటింటి సిపిఎం కార్యక్రమం సిపిఎం పంతంగి శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద 2500 వందల రూపాయలు ఇవ్వాలని,పంతంగి గ్రామంలో స్థానిక సమస్యలు ఎస్సి మాలవాడలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజ్, సిసి రోడ్డు పూర్తి చేయాలి అని అర్హులందరికీ కొత్త పింఛన్లు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యమ నిధి ఇచ్చి ప్రజలు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క సంజీవరెడ్డి అలివేలు, బోయ యాదయ్య, గ్రామ కార్యదర్శి వర్గ సభ్యులు సిద్ధగోని శ్రీకాంత్, గ్రామ శాఖ సభ్యులు రొడ్డ శ్రీకాంత్, నక్క నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు

# జాంద్ర మహిళా సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జాంద్ర సంఘం సభ్యులు**

**జాంద్ర మహిళా సంఘం నూతన కమిటీని అభినందించిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి**





వార్తాపత్రిక గండిపేట్ బండ్లగూడ జాగిర్, జాంద్ర మహిళా సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం చాలా సంతోషకరమని మహిళలు వారి సమస్యలపై కలిసికట్టుగా వారి సమస్యలను వారే పరిష్కరించుకునేందుకు ఉపయోగపడుతుందని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు, శనివారం బండ్లగూడ జాగిర్ లో జాంద్ర నూతన మహిళా సంఘం కమిటీ ఎన్నుకోవడంతో మర్యాదపూర్వకంగా మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు, జాంద్ర మహిళా సంఘం నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి వారికి ధన్యవాదాలు తెలిపి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాంద్ర మహిళల అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు, మహిళలలో సమస్యలను పరిష్కరించి నూతన కమిటీ మరింత ముందుకు పోవాలన్నారు, జాంద్ర మహిళా సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు,

# డబల్ బెడ్ రూమ్"వాణిజ్య సముదాయాలకు వేలంపాట.

వార్తాపత్రిక గండిపేట్: కోకాపేట్ లోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో ఖాళీగా ఉన్న వాణిజ్య సముదాయానికి సంబంధించిన వాటిని ఈనెల 9 ,10వ తేదీలలో ఉదయం 9:30 గంటల నుంచి 11 గంటల వరకు రాజేంద్రనగర్ =ఱూ కార్యాలయంలో వేలం పాట నిర్వహించనున్నారు. ఆసక్తి కలవారు, ముందుగా ఇఱ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు.

# బైక్ దొంగ అరెస్ట్ 4 వాహనాలు స్వాధీనం



చౌటుప్పల్,ఏప్రిల్ 04,(వార్త పత్రిక);గరిసే రామస్వామి బాలయ్య,47 సంవత్సరాలు గుండ్రంపల్లి గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా తన యొక్క డెస్టినీ స్కూటిని చౌటుప్పల్ ఎల్లప్ప హోటల్ సెల్లార్ లో పెట్టి బయటకు వెళ్లి,మరల తిరిగి వచ్చి చూడగా స్కూటీ కనిపించలేదు.పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా సీఆర్ నెంబర్ 167/2026 U/s 331(3) ,305 బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది.ఇన్స్పెక్టర్ చౌటుప్పల్ మన్మధకుమార్ ఆదేశాల ప్రకారం ఎస్ఐ కనకటి యాదగిరి,సిబ్బంది మల్లాం సందీప్,భారద్వాజ్, ఉడుగు సైదులు కలసి ఉదయం 08:00 గంటలకు వలిగొండ ఎక్స్ రోడ్ లో వాహనాలు చెకింగ్ చేస్తుండగా అంతలో ఒక్క వ్యక్తి డెస్టినీ స్కూటీ పై వస్తున్న వ్యక్తి,పోలీసు వారిని చూసి రివర్స్ తీసుకుని పారిపోతుండగా అనుమానం వచ్చి వ్యక్తిని పట్టుబడి అతన్ని విచారించగా,అతను స్కూటిని చౌటుప్పల్ లోని ఎల్లప్ప హోటల్ సెల్లార్ నందు దొంగిలించినాను అని వీటితో పాటు ఇంకా 03 మోటార్ సైకిల్ ను కూడా గతం లో దొంగిలించినాను అని అన్నాడు.వ్యక్తిని వెంటనే పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది.అతని వివరాలు పందుల విష్ణు వర్ధన్ వయసు 21 నార్కట్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అతని వద్ద డెస్టినీ స్కూటీ,యునికార్న్ బైక్, గ్లామర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు.నేరస్తుడిని జుడీష్యల్ రీమండ్ గురించి కోర్ట్ కు పంపడం జరిగింది అని ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు

# కబ్జాలను కట్టడి చేస్తూ ప్రజా అవసరాలకు వినియోగించాలి

**నిజాంపేట్ సర్కిల్‌లో మినీ స్టేడియం, 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి**





వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4: బాచుపల్లి మండలం నిజాంపేట సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ 233/24, 25, 26, 27లకు చెందిన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలంటూ భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, నిజాంపేట సర్వే నెంబర్ 233 నుంచి 233/27 వరకు వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఇప్పటికే అక్రమణలకు గురైందని ఆరోపించారు. 233/24, 25, 26, 27 సర్వే నంబర్ లలో సుమారు 14 ఎకరాల లావణ్య పట్టా భూమి కబ్జాలకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో ప్రజావాణి, బాచుపల్లి ఎమ్మార్వో, హైడ్రాకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయని విమర్శించారు. కొంతమంది స్థానిక నాయకుల అండదండలతో తప్పుడు ధ్రువపత్రాల ఆధారంగా ప్రభుత్వ భూమిలో కమర్షియల్ షాపులు నిర్మించి అద్దెల రూపంలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.లావణ్య పట్టా భూములు స్వాతంత్ర సమరయోధులు, సైనికులకు గౌరవ సూచకంగా ఇచ్చినవని, అలాంటి భూముల్లో అక్రమ నిర్మాణాలు జరగడం దురదృష్టకరమని అన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో డ్రైవ్-ఇన్ హోటల్ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేసినా, మళ్లీ పునర్నిర్మాణానికి సహకరించడం విచారకరమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కాలంలో నిర్మించిన షాపులను ప్రస్తుతం కూడా కొన్ని రాజకీయ నాయకులు అద్దెలకు ఇచ్చుకుంటున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.ఈ భూముల్లో మినీ స్టేడియం, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. అవసరమైతే ఎంపీని స్వయంగా ప్రదేశానికి తీసుకువచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఫీజు బకాయి చెల్లింపులో హైకోర్టు తీర్పు సరికాదు

**ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్**



చౌటుప్పల్,ఏప్రిల్ 04.(వార్త పత్రిక):ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శి దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు చెల్లింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును పునరుద్ధరించాలి పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు భరోసా కల్పించాలని విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవాలని ప్రభుత్వం చెల్లించిన తర్వాత విద్యార్థులకు. అందించాలనే తీర్పు సరైంది కాదని దానివల్ల విద్యార్థులు చదువుల అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుంచి వసూలు చేసుకోవాలనే తీర్పు రావడం చాలా బాధాకరం ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులకు కళాశాలలు ఎటువంటి ధ్రువపత్రాలను అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు చెల్లింపుల తరువాతే విద్య ధ్రువపత్రాలను అందుతాయనే నిరాశలు ఉన్న విద్యార్థులకు ఈ హైకోర్టు తీర్పు మరింత. నిరాశను మిగిలించిందని వాపోయారు అణగారిన వర్గాలు. ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యను అభ్యసించేందుకు ముందుకు రావడం జరుగుతుందని ప్రధానంగా ఈ ఫీజులు పొందేవారు విద్యార్థులు రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు లబ్ధిపొందడం జరుగుతుందన్నారు. ఈ తీర్పు వల్ల విద్యార్థులు మరింత వేధింపులకు గరి కావాల్సిన పరిస్థితి తలెత్తుతుందన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యలో రాణించే విధంగా ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ విడుదల చేసి సమస్యలను పరిష్కరించే విధంగా హైకోర్టు ప్రభుత్వంనికి ఉత్తరాలు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్,ఇరిగి వరుణ్,మండల నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేట్, బాచుపల్లి ప్రభుత్వ భూముల కబ్జాపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**సుమారు రూ.500 కోట్ల విలువైన భూముల పరిరక్షణకు స్థానికుల డిమాండ్**





వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4: నిజాంపేట్ బాచుపల్లి పరిధిలోని ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అడ్డుకుని, వాటిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు సమర్పించారు. నిజాంపేట్ పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 24, 25, 26, 27లో సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. సర్వే నంబర్ 233/22లో దాదాపు 3000 గజాల ప్రభుత్వ భూమిని కల్వకుంట్ల కన్నారావు ఆక్రమించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, సర్వే నంబర్లు 233/24, 25, 26, 27లోని లావణ్య పట్టా ప్రభుత్వ భూమిపై కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంటూ, అధికార పార్టీ నేతల మద్దతుతో జేసీబీల సహాయంతో భూమిని చదును చేస్తున్నారని ఆరోపించారు. ఈ భూముల మొత్తం విలువ సుమారు రూ.500 కోట్లకు పైగా ఉంటుందని, భవిష్యత్తులో ప్రజా అవసరాల కోసం మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇక బాచుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 454లో ప్రభుత్వ భూమిని ఆకృతి కన్స్ట్రక్షన్ సంస్థ అక్రమంగా ఆక్రమించి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆరోపించారు. ఈ భూమిని తక్షణమే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలన్నారు.

ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ప్రధాన డిమాండ్లు

కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి, కోర్టు కేసుల్లో ప్రభుత్వం బలమైన కౌంటర్ దాఖలు చేయాలి,భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలి, భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలి,ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం అధికారుల బాధ్యత అని, కబ్జాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని శక్తి, కవితా రెడ్డి, హనుమయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లకల్లులో వడ్డె ఓబన్న విగ్రహానికి నివాళులు

**వడ్డెరుల ఐక్యతతోనే హక్కుల సాధన,, పిట్ల శ్రీధర్ పిలుపు**





వార్తాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఏప్రిల్ 4: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో వడ్డె ఓబన్న విగ్రహానికి జాతీయ వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెరుల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. విజయవాడ పర్యటనలో భాగంగా జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, యువజన అధ్యక్షుడు వేముల భరత్ తదితర నాయకులు చిల్లకల్లు గ్రామాన్ని సందర్శించారు. స్థానిక వడ్డెర సోదరుల ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకున్న వారికి భారీగా స్వాగతం లభించింది.గ్రామానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నుంచే వడ్డెర యువకులు బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వడ్డె ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వడ్డెరులు ఐక్యంగా ఉండాలని, సమాజ అభివృద్ధి కోసం జాగృతితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం యువత ముందుండాలని, రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా రావలసిన హక్కులు, అవకాశాల కోసం పోరాటాలు కొనసాగించాలని అన్నారు.చదువుకున్న యువత సమాజ అభివృద్ధికి కీలకమని, వారు ముందుకు వస్తుండటం సంతోషకరమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ జరుపటి రాజు, సంపంగి శంకర్, దర్శకుడు ఉప్పు రమేష్, నాయకులు మల్లె కృష్ణ, గోగుల రమేష్, గుంజ ఆంజనేయులు, జెరిపటి మధు, ఈరిగదిండ్ల కృష్ణ, గుంజ రమేష్, పల్లపు మహేష్, మక్కల బాబు, దేరంగుల రమేష్, స్థానిక నాయకులు ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ తాళ్లూరి వెంకటేశ్వర్లు, పెనుగొండ వెంకట నరసింహారావు, కుంచపు హరి, చెల్లా సాంబశివరావు, చింతల సత్యం, మాజీ ఎంపీటీసీ పెనుగొండ గోపాలరావు, వేముల మల్లేశ్వరరావు, గుంజ తిరుపతిరావు, పల్లపు వెంకటనారాయణ, వేముల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్‌నగర్‌లో తాగునీటి సమస్యకు చెక్

**పైపులైన్ మరమ్మత్తులతో సరఫరా పునరుద్ధరణ**
**ఐదు నెలల ఇబ్బందులకు పరిష్కారం... ప్రజల్లో ఆనందం**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4:** షాపూర్‌నగర్ డివిజన్ పరిధిలో నెలల తరబడి కొనసాగిన తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. పైపులైన్ మరమ్మత్తులతో బస్తీలో మళ్లీ తాగునీటి సరఫరా ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.షాపూర్‌నగర్ డివిజన్‌లోని ఎస్.వి. మోడల్ స్కూల్ సమీప ప్రాంతంలో దాదాపు ఐదు నెలలుగా తాగునీటి పైపులైన్ బ్లాక్ కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ఆశ్రయించి, స్థానిక మేనేజర్ ఈశ్వరయ్యకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకపోయింది.ఈ నేపథ్యంలో స్థానికులు సమస్యను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుప్పాల భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన, సంబంధిత ఎమ్మెల్యేకు విషయం తెలియజేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎంతో సంప్రదించి పైపులైన్ మరమ్మత్తులకు తక్షణ ఆదేశాలు జారీ చేయించారు.అనంతరం వాటర్ వర్క్స్ సిబ్బంది వేగంగా స్పందించి బ్లాక్ అయిన పైపును సరిచేసి, ప్రత్యామ్నాయ లైన్‌తో అనుసంధానం చేశారు. దీంతో బస్తీలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడింది.దీర్ఘకాలంగా తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు సమస్య పరిష్కారంతో ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ గౌడ్, తాటి రవికుమార్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులు ఎక్కడ

**పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి**



**తుగ్గలి ఏప్రిల్ 04(వార్తాపత్రిక):**–గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆసరాగా ఉన్నటువంటి ఉపాధి హామీ పనులు ఎక్కడని.. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పుతో పాటు నిబంధనల పేరుతో నిధుల కొరత తో నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి అన్నారు

తుగ్గలి లో శనివారం తన స్వగృహంలో ప్రాతికేయలతో మాట్లాడుతూ ఫేస్ యాప్ మరియు నిబంధనలు బూచిగా చూపెట్టి ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉన్న చోటే ఉపాధి కల్పించే గ్రామ గ్రామ సీమలలో తల్లి లాంటి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి పేదలను మరింత పేదలుగా చేసే కుట్రలు పన్నుతున్నాయని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పథకంతో పేదలలో ఆత్మగౌరవం, ఆత్మ అభిమానం వచ్చిందని, ప్రభుత్వాలు మరొక్కసారి ప్రజలను బానిసలుగా చేసే విధానాల వైపు మల్లుతున్నారని విమర్శించారు మండలంలో వెంటనే అడిగిన వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలం లో రోజురోజుకు పెరుగుతున్న మండుటెండల నేపథ్యంలో పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తాగునీటి వసతి, టెంటు మెడికల్ కిట్టు వంటి సదుపాయాలు పని ప్రదేశాల్లో కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాల కుట్రలను కూలీలు గమనించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పాత పద్ధతిలోనే పేరు మరియు పనిని కొనసాగించాలి అని ఆయన అన్నారు.

# సూరారం చౌరస్తాలో షెడ్ల తొలగింపుపై ఉద్రిక్తత

**జీహెచ్ఎంసీ చర్యలను నిలిపివేయాలని డిమాండ్**
**చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు: పుప్పాల భాస్కర్**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం చౌరస్తాలో జీహెచ్ఎంసీ సిబ్బంది చేపట్టిన షెడ్ల తొలగింపు చర్యలు ఉద్రిక్తతకు దారితీశాయి. కోర్టు ఆదేశాల పేరుతో తీసుకున్న ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. సూరారం చౌరస్తా పరిధిలో రోడ్డుకు ఇరువైపులా పాదచారుల సౌకర్యార్థం ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి వెనుక భాగంలో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో షాపు యజమానులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న షెడ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించేందుకు ప్రయత్నించారు. వర్షం, ఎండల నుండి రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ షెడ్ల తొలగింపుపై వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై స్పందించిన స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సంఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత అధికారులను నిలదీశారు. కోర్టు ఆదేశాల పేరుతో చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయడం తగదని, వెంటనే ఈ చర్యలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం అభివృద్ధి పనుల కంటే విధ్వంసక చర్యలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించిన ఆయన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమై ఇప్పుడు పేదలపై భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైన ప్రదేశాల్లో సమస్యలను పరిష్కరించకుండా, అవసరం లేని ప్రాంతాల్లో కూల్చివేతలకు పాల్పడడం అన్యాయమని పేర్కొన్నారు.చిన్న వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయకుండా, సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుప్పాల భాస్కర్ సూచించారు. ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజల తరపున పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు.

# బి.ఆర్ నాయుడును టి టి డి చైర్మన్ పదవి నుంచి తొలగించాలి

**పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**
**వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి**



**పత్తికొండ ఏప్రిల్ 04 (వార్తాపత్రిక):**-పత్తికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మీడియా మిత్రులతో మాట్లాడిన శ్రీదేవమ్మ మాట్లాడుతూ మహిళల భద్రత, గౌరవం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ప్రజా పదవుల్లో ఉన్నవారు మరింత బాధ్యతతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే టిటిడి చైర్మన్ వ్యవహారం ఈ విలువలకు విరుద్ధంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బి.ఆర్ నాయుడును చైర్మన్ పదవి నుంచి తొలగించాలని కోరారు. మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తులకు సమాజంలోనూ, ముఖ్యంగా ఆధ్యాత్మిక సంస్థల్లోనూ స్థానం ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు.అదే విధంగా, ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఈ అంశంపై పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని శ్రీదేవమ్మ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ , వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం,శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు, ఎర్రగుడి రామచంద్రారెడ్డి రాతనమోహన్ రెడ్డి జిట్టా నగేష్ యాదవ్, అట్లా గోపాల్ రెడ్డి, రాచపాటి హనుమంతు,ఎం చంద్రశేఖర్ రెడ్డి ఎం మోహన్ రెడ్డి అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎంపీపీలు,జడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు, అనుబంధ విభాగాల మండల కమిటీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బీసీల లెక్కలు తేల్చాల్సిందే - మాజీ ఎంపీ హనుమంత రావు

**బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**"జన గణన సెన్సెస్" పై మాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాజకీయ పార్టీలు కుల సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**





**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్904:**కేంద్ర ప్రభుత్వం చేపట్టదలచిన డిజిటల్ సెన్సెస్ ప్రక్రియపై మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంత రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో కుల గణన నిర్వహించే సమయంలో కేవలం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తూ ఓబీసీలను విస్మరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఓబీసీలు కూడా దారిద్ర్యరేఖకు దిగువన మగ్గుతున్నారని, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో కూడిన వివరాలను సేకరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేవలం హిందువుల ఓట్లతో గెలవాలని చూస్తున్న బీజేపీకి, ఓబీ ప్రయోజనాలు పట్టవా అని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.బీసీ లు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు అందాలంటే రాజ్యంగ బద్ధంగా రిజర్వేషన్ సాధించాల్సిన అవసరం ఉండాలని పేర్కొన్నారు. అన్ని బిసి సంఘాలు సంఘటితంగా పని చేస్తేనే మన హక్కులను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవి,ఇతర బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదార్పును ఇవ్వాల్సిన సమయంలో విమర్శలు చేయడం భావ్యం కాదు

**కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల మహిళా అధ్యక్షురాలు గొంది సరిత మాట్లాడారు**



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**మేడారం గుడి ఆవరణలో సమ్మక్క తల్లి పూజారి సిద్ధబోయిన రమేష్ (రానా) కుమారుడు యువిన్ ప్రమాదవశాత్తుగా తీవ్రంగా గాయపడిన ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసిందన్నారు ఈ క్లిష్ట సమయంలో రమేష్ (రానా) కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న వేదనను మనం మాటల్లో వర్ణించలేమన్నారు ఈ సమయంలో ప్రతి ఒక్కరూ రమేష్ (రానా)కు ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి అండగా నిలబడటం మన కర్తవ్యమన్నారు కానీ, ఇలాంటి సున్నితమైన అంశాన్ని కూడా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం నిజంగా బాధాకరమన్నారుమనుష్యత్వాన్ని పక్కనబెట్టి, బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చడం మానేసి, జరిగిన ఘటనకు మంత్రులను భాద్యులని చేసి, రాజకీయ విమర్శలతో ముందుకు రావడం సమాజానికి సరైన సందేశాన్ని ఇవ్వదన్నారు ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలు చేయడం కన్నా, బాధితులకు మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా మద్దతు ఇవ్వడం ఎంతో అవసరమన్నారు మేడారం వంటి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమ శాఖల మంత్రి, మన అక్క సీతక్క వందల కోట్ల రూపాయలతో మేడారాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు ఒక దురదృష్టకర ఘటనను ఆధారంగా తీసుకుని దేవతలాంటి సీతక్కపై విమర్శలు చేయడం వారి అజ్ఞానాన్ని మాత్రమే కాకుండా బాధ్యతారాహిత్యాన్ని కూడా తెలియజేస్తుందన్నారు ఇలాంటి విషాద సమయంలో మనందరం బాధిత కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలని, రాజకీయాలు చేయడం మానుకోవాలని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు

# లుక్కు కోసం కాదు లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో

**జొన్నగిరి ఎస్సై ఎన్.సి.మల్లికార్జున**
**హెల్మెట్ ధరించడం అనేది ఒక చట్టం మాత్రమే కాదు అది మన జీవితాన్ని కాపాడే ఒక కవచం**



**తుగ్గలి ఏప్రిల్ 4(వార్త పత్రిక):-**రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోతూ ఉన్న నేపథ్యంలోజొన్నగిరి ఎస్సై ఎన్ సి మల్లికార్జున ఈ నినాదం ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్నారు లుక్కు కోసం కాదు లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో" అనే ఈ నినాదం హెల్మెట్ ధరించడం యొక్క ఉద్దేశ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. హెల్మెట్ ధరించడం వలన మన ప్రాణాలను కాపాడుకోవచ్చు రోడ్డు ప్రమాదాలలో తలకు తగిలే గాయాల వలన మరణాలు సంభవిస్తాయి. హెల్మెట్ ధరించడం వలన ఈ ప్రమాదాల నుండి మనలను రక్షించుకోవచ్చు కాబట్టి మన జీవితాన్ని కాపాడుకోవడానికి మన కుటుంబం కోసం హెల్మెట్ ధరించడం ఒక బాధ్యతగా భావిద్దామని తెలిపారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ఐక్యంగా కృషి చేయాలి



**వార్త ప్రతిక :- తొర్రూరు:**కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని వెలికట్ట గ్రామ సర్పంచ్ బంధు శ్రీనివాస్ తెలిపారు.కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వెలికట్ట పల్లె దవాఖానాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పల్లె దవాఖానాలో మొబైల్ హ్యాండిల్ ఎక్స్ రే యంత్రాన్ని ప్రారంభించారు.ఈ మిషన్ ద్వారా 32 మందికి పరీక్షలు నిర్వహించారు.సిహెచ్ఓ కుసుమ విద్యాసాగర్,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డితో కలిసి సర్పంచ్ మాట్లాడారు.కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా అంగవైకల్యానికి దారి తీస్తుందని, ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందన్నారు. కుష్టు వ్యాధి అరికట్టడం చాలా సులువుగా మారినా వ్యాధిగ్రస్తులపై ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారిపై చిన్నచూపు కనిపిస్తుందన్నారు.లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చున్నారం వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం,పాదాలు, చేతివేళ్లు తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫరా ఫాతిమా,ఆరోగ్య సిబ్బంది జిలుకర రమేష్, జ్యోతి, సందీప్, జితేందర్, హేమంత్ నాయక్, స్థానికులు మహబూబ్, మాధవి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ ఆఫీస్ పరిసరాల ప్రాంతాలను శుభ్రం చేయండి

**మునిసిపాలిటీ అధికారులకు ప్రజా సంఘాలు ప్రజలు విన్నపము**



**వార్త పత్రిక ప్రతినిధి కల్యాణదుర్గం:**నిత్యం రద్దీగా ఉండే కళ్యాణ దుర్గం రెవెన్యూ ఆఫీసు ప్రాంతం చెత్తచెదారాలతో నిత్యం దర్శనం ఇనస్తున్నాయని ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత మున్సిపాలిటీ అధికారులు అధికారులు వెంటనే రోజు రెవెన్యూ ఆఫీసు పరిసరాల ప్రాంతాలను చెత్తచెదారాన్ని శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు నాయకులు ప్రజలు కోరుతున్నారనీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప ఎం.హెచ్.టి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పార్వతప్ప ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగరాజు వెంకటం పల్లి నాగభూషణ తిప్పేస్వామి సుగేపల్లి మల్లేష్ ప్రజలు తదితరులు కోరుచున్నాము

## గంధంగూడ-బైరాయి గూడ ప్రధాన రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ...



**వార్త పత్రిక గండిపేట్:** బండ్లగూడ జాగిర్ హైదర్ షాకోడివిజన్ లో గంధంగూడ-బైరాయి గూడ ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ, అధికారులకు" ఎన్నిసార్లు విన్నవించిన'పట్టించుకునే నాధుడే లేదు"ఇక్కడున్న అధికార పార్టీ నాయకులు" నిత్యం అదే రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న, చూసి చూడనట్లు వివరిస్తున్నారు, చుట్టుపక్కల, షాపుల వాళు ్ళ, కంపు భరించలేక,"వారం రోజుల నుండి ఇబ్బంది పడుతున్నారు "ఈ రహదారి పై"మురుగునీరు జామవుతున్న"స్థానిక లీడర్లు కానీ"అధికారులు కానీ పట్టించుకునే నాధుడే కరువై నడు"ఈ కంపు భరించలేకపోతున్నామని'వెంబడే డ్రైనేజీ"క్లీన్ చేయాలని స్థానికులు మొర పెట్టుకుంటున్నారు.

## గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

**ఈ దాడి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పుప్పాల భాస్కర్ వ్యాఖ్య**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4:**గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇటువంటి చర్యలు అసహనానికి నిదర్శనమని జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ విభేదాలు ఉన్నా భౌతిక దాడులకు దిగడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఈ ఘటనను వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతి, సహనం పాటించాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందని సూచించారు.అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రాజకీయ ఉద్రిక్తతలను పెంచే చర్యలు మానుకోవాలని ఆయన అన్నారు. రైతులు, సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా అన్ని వర్గాలు ముందుకు రావాలని పుప్పాల భాస్కర్ పిలుపునిచ్చారు.

## బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు.



**వార్తాపత్రిక గండిపేట్:** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల్ ఆదివారం రోజున ఉదయాన 8:30 గంటల సమయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి జరుపబడు చున్నది కావున ప్రతి ఒక్కరూ బండ్లగూడ క్రాస్ రోడ్ అంబేద్కర్ స్టాచ్ దగ్గరికి రాగలరని మా యొక్క మనవి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు అందరూ రాగలరని మా యొక్క జిహెచ్ఎంసి 121 122 123 డివిజన్స్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి గారు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ .

## ఉదయాన్నే ఉసిరి జీలకర్ర నీళ్లు తాగితే ఈ సమస్యలన్నీ పరార్..! ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలరు



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మన ఆరోగ్యంపై దృష్టి పెట్టడం చాలా అవసరం. రసాయనాల తో కూడిన పానీయాల కంటే వంటింట్లో దొరికే సహజ పదార్థాలతో ఆరోగ్యాన్ని కాపాడు కోవడం మిన్న. అందుకే ఉదయాన్నే పరగడుపున ఉసిరి, జీలకర్ర నీటిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపి, అంతర్గతంగా శుభ్రం చేయడానికి ఉసిరి-జీలకర్ర నీరు ఎంతో మేలు చేస్తుంది. ఉదయాన్నే పరగడుపున ఉసిరి మరియు జీలకర్ర (జీవవత్తు) కలిపిన నీటిని తాగడం వల్ల శరీరానికి కలిగే అద్భుతమైన ప్రయోజనాల గురించి ఇక్కడ చూద్దాం..ఉదయాన్నే పరగడుపున ఉసిరి (ూఎశ్రీు), జీలకర్ర (జీవవత్తు) కలిపిన నీటిని తాగడం వల్ల శరీరానికి అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపి, అంతర్గతంగా శుభ్రం చేయడానికి ఉసిరి-జీలకర్ర నీరు ఎంతో మేలు చేస్తుంది. ఉసిరిలో విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు చర్మానికి మెరుపును ఇస్తుంది. జీలకర్ర జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, శరీరంలోని మెటబాలిజంను వేగవంతం చేసి బరువు తగ్గడానికి సహాయపడుతుంది.ఈ రెండింటి మిశ్రమం రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కాలేయ (ూఅజవతీ) పనితీరును మెరుగుపరుస్తుంది. ప్రతిరోజూ ఉదయాన్నే ఈ పానీయం తీసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. సహజ సిద్ధంగా లభించే ఈ పదార్థాలతో ఎటువంటి ఖర్చు లేకుండానే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఈ కథనం వివరిస్తోంది.

# నిజాంపేట్‌లో ఎమ్మెల్యే వివేకానంద్ పాదయాత్ర

**ప్రజల సమస్యలపై సమీక్ష -- మౌలిక వసతుల మెరుగుదలపై దృష్టి**

**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4:** ప్రజలకు మౌలిక వసతులతో కూడిన ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని మధురానగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యేకు స్థానికులు తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు, వీధి దీపాల మరమ్మత్తులు, మంజీరా నీటి సరఫరా ప్రెజర్, స్మశానవాటికల అభివృద్ధి, సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ల నిర్వహణ, వెజ్--



నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు, చెరువుల సుందరీకరణ వంటి అంశాలను ప్రజలు ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని తెలిపారు. పెరుగుతున్న జనాభా, వేగవంతమైన పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు .గ్రామపంచాయతీ నుంచి కార్పొరేషన్, అనంతరం జిహెచ్ఎంసి పరిధిలోకి వచ్చిన నిజాంపేట్ ప్రాంతం గణనీయంగా అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, ఇంజినీరింగ్ ఏఈ ప్రవీణ్ కుమార్, ఎస్‌డబ్ల్యూఎం శరన్ తేజ, వివిధ విభాగాల అధికారులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాల్లగూడ వరకు అక్రమ నిర్మాణాల తొలగింపు

**రోడ్డుకిరువైపులా వెలసిన ఆక్రమణల దుకాణాల పై కోరడా**
**ట్రాఫిక్ సమస్యల దృశ్య చర్యలు చేపట్టిన జిహెచ్ఎంసి అధికారులు**
**పోలీస్ బందోబస్తు మధ్య ప్రోక్లైన్లతో ఇరువైపులా తొలగింపు**

**వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 4,** రోడ్ల కి ఇరువైపులా వెలసిన అక్రమ నిర్మాణాల దుకాణాలను జిహెచ్ఎంసి అధికారులు పోలీసుల బందోబస్తు మధ్య తొలగించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాల్లగూడ వైపు ఇరువైపులా దుకాణాల ముందు వెలసిన ఆక్రమణల దుకాణాలను పోలీస్ బందోబస్తు మధ్య శనివారం అక్రమ నిర్మాణాలను తొలగించారు. శంషాబాద్ మేజర్ గ్రామపంచాయతీ గా ఆ తదినంతరం మున్సిపాలిటీగా జిహెచ్ఎంసి పరిధిలో కలవడం విధితమే రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో దినదినాభివృద్ధి చెందుతున్న శంషాబాద్ పట్టణంలో శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాళ్ల గూడ ప్రధాన రహదారి మార్గం నుంచి పలు గ్రామాలతో పాటు షాబాద్ చేవెళ్ల తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి





కావడంతో నిత్యం ట్రాఫిక్ రద్దీ పెరుగుతుండడం పెద్ద సమస్యగా మారింది దీనికి తోడు రోడ్డుకి ఇరువైపులా కమర్షియల్ కాంప్లెక్స్ లతోపాటు కమర్షియల్ కాంప్లెక్స్ ల ముందు చిరు వ్యాపారులు టీ కొట్టులు ఇలా పలు దుకాణాలు వెలుస్తుండడం ట్రాఫిక్ సమస్యలు అంతకంతకు పెరుగుతుండడం ప్రధాన రహదారి కూచించుకుపోవడంతో ఉదయం సాయంత్రం వేళలో ట్రాఫిక్ రద్దీ పెద్ద ఎత్తున తాండవిస్తుండడంతో అటు వాహనదారులు ఇటు స్థానికులు నిత్యం అవస్థలు పడక తప్పడం లేదు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి పెద్ద ఎత్తున రోడ్డుకి ఇరువైపులా వ్యాపార సంస్థలు వెలుతుండడం రోడ్డుపైకి చుట్టుకుని వస్తుండడంతో నిత్యం అవస్థలు తప్పడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్న విషయం విధితమే అయితే శనివారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులు పోలీసులతో కలిసి ఇరువైపుల ఆక్రమణకు గురైన చిరు వ్యాపార సంస్థలను టీ కొట్టు లను పండ్ల దుకాణాలను తొలగించారు. ప్రధాన రహదారి ఇరువైపుల ఆక్రమించిన దుకాణాలను తొలగించడంతోపాటు ప్రోక్లైన్లతో దుకాణం ముందు ఆక్రమణలకు గురైన ప్రాంతాన్ని సైతం తొలగించారు. ప్రతినిత్యం కిలోమీటర్ల మేర ఉదయం సాయంత్రం వాహనాల రద్దీ ఏర్పడుతుండడంతో ఈ సమస్యను గుర్తించిన అధికారులు, ఆక్రమణకు గురైన షాపులు దుకాణాలపై కొరడా జలుపించారు.

# రోడ్డు విస్తరణకు అన్ని విధాలుగా సహకరిస్తాం

**బిల్డింగ్ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దు**
**శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు వినతి**

**వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 4,** రోడ్డు విస్తరణకు అన్ని విధాలుగా సహకరిస్తామని రోడ్డుకు ఇరువైపులా బిల్డింగ్ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదని శంషాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ చంద్రకళకు స్థానికులు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శనివారం శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాళ్లగూడ వైపు ఇరువైపులా రోడ్డు విస్తరణ పనుల దృశ్య ఆక్రమణకు గురైన ప్రాంతాలను అధికారులు తొలగిస్తుండడంతో స్థానికులు జోనల్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ బిల్డింగ్ యజమానులకు మాత్రం ఇబ్బందులు కలిగించకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్




దూడల వెంకటేష్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కోలన్న మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, కో ఆప్షన్ మెంబర్ ప్రసాద్, బిల్డింగ్ యజమానులు, పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయం పై జరిగిన దాడి హేయమైన చర్య

**కాంగ్రెస్ నాయకులు అద్దాలు ఫర్నీచర్ ద్వాంసం చేయడం దారుణం**
**ప్రజాస్వామ్య విలువల పై దాడి చేయడం సిగ్గు చేటు**
**మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయాన్ని జీర్ణించుకోలేక దాడులు**
**ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల దృష్టిలో దిగజారింది**
**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్**

**వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 04,**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధికార నివాస క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ అన్నారు .రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ జి ఎచ్ ఎం సీ పరిధి లో శనివారం మీడియా తో మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గజ్వేల్‌లో బీఆర్ఎస్ అధినేత కే.సి.ఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్‌కు చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసి, అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో పాటు గోడలపై బలవంతంగా ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య విలువలపై జరిగిన తీవ్రమైన దాడిగా ఆయన అభి వర్ణిస్తున్నామని అన్నారు .తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడటం కాంగ్రెస్ పార్టీ అహంకారం, అసహనం, రాజకీయ అసహనాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాలు సహజమైనవే గాని, ఇలాంటి దాడులు పూర్తిగా అనర్థం, ఖండనీయమని పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన విజయాన్ని జీర్ణించుకోలేక ఈ విధమైన నీచ రాజకీయాలకు దిగడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.ముఖ్యమంత్రి ఫోటోలను బలవంతంగా ప్రభుత్వ లేదా వ్యక్తిగత కార్యాలయాల గోడలపై ఏర్పాటు చేయాల్సిన ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేశారు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాలి గాని, బలవంతపు చర్యల ద్వారా కాదు అని తెలిపారు.ఈ ఘటన పూర్తిగా చట్టవిరుద్ధమైన రాజకీయ దౌర్జన్యమని పేర్కొంటూ, ఇందులో పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సంఘటనతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల దృష్టిలో మరింత దిగజారిందని పేర్కొన్నారు.

# అప్రెంటిస్‌షిప్‌నకు ఆర్టీసీ దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ :** ఆర్టీసీ సంస్థ కొత్త కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. ఈ ప్రయత్నంలో భాగంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిం చింది. ఇటీవలి కాలంలో చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం సంపాదించడం చాలా కష్టంగా మారింది. అందుబాటులో ఉన్న ఉద్యోగాలకు అవసరమైన నిర్దిష్ట నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. ఉద్యోగం సంపాదించడం పెద్ద సవాలుగా మారిన ఈ సమయంలో ఆర్టీసీ సంస్థ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులకు జాతీయ అప్రెంటిస్ పథకం ద్వారా అప్రెంటిస్‌షిప్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది.

మూడేళ్ల శిక్షణ కార్యక్రమం : ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారు వెంటనే ఉద్యోగం సంపాదించలేకపోతున్నారు. ఏ ఉద్యోగానికి వెళ్లినా అనుభవం గురించే ఆరా తీస్తున్నారు. ఎలాంటి అనుభవం లేని అభ్యర్థులు ఉద్యోగం సంపాదించడం నిజంగా ఓ అరుదైన అవకాశం. ఈ నేపథ్యంలో జాతీయ అప్రెంటిస్?షిప్ పథకం ద్వారా ఇంజినీరింగ్,




నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్‌లు చేసేందుకు ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో ఎంపికైన అభ్యర్థులు శిక్షణతో పాటు ఆర్థిక సహాయం కూడా పొందుతారు. మొత్తం మూడేళ్ల ప్రోగ్రామ్‌గా దీనిని ప్రవేశపెట్టారు. ఎంపికైన అభ్యర్థులకు నెలవారీ స్టైఫెండ్ ఇస్తారు. మెరుగైన సేవలకు అవకాశం : ఉమ్మడి మెదక్?, వికారాబాద్ జిల్లాల్లో మొత్తం 11 డిపోల్లో శిక్షణ అవకాశాలు కల్పించారు. ఇక్కడ ప్రతి దానిలో ఇద్దరు అసిస్టెంట్ మేనేజర్లు పని చేస్తున్నారు. వారు మెకానికల్, ట్రాఫిక్ విభాగాలను పర్యవేక్షిస్తారు. అధిక పని భారం కారణంగా ఆర్టీసీ పలు సవాళ్లను ఎదుర్కొం టోంది. ఈ అప్రెంటిస్?షిప్ కార్యక్రమం అమలుతో ఈ సమస్య దూరం అవుతుందని భావిస్తున్నారు. మేనేజర్లకు సహాయం చేయడానికి అప్రెంటిస్?షిప్ అభ్యర్థులు తోడైతే మెకానికల్, ట్రాఫిక్ విభాగాల నిర్వహణ సులభం కానుంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలను అందించడం సాధ్యం కానుంది. ఎవరు అర్హులంటే? :ఇంజినీరింగ్ (మెకానికల్, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్)జనరల్ డిగ్రీ - బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ. 2020-21 ఏడాదిలో లేద ఆ తర్వాత ఈ కోర్సులను పూర్తి చేసిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నెలవారీ స్టైఫెండ్ వివరాలు : ఇంజినీరింగ్ అభ్యర్థులు మొదటి సంవత్సరంలో రూ. 18,000, రెండో సంవత్సరంలో రూ. 20,000, మూడో సంవత్సరంలో రూ. 22,000 నెలవారీ స్టైఫెండ్‌ను తీసుకుంటారు. నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులకు రూ. 16,000, రూ. 17,500, రూ. 19,000 లభిస్తాయిసురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ కొత్త నిర్ణయం : ఇదిలా ఉండగా, ప్రమాదాల నివారణకు ఆర్టీసీ ప్రత్యేక చర్యలు అమలు చేస్తోంది. ఇటీవల ప్రమాదాలకు గురైన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ సూచనలు జారీ చేశారు. అంతేకాకుండా డ్రైవర్లు తమ విధులను మొదలు పెట్టే ముందు మద్యం సేవించారా లేదా అని ధృవీకరించడానికి డిపోల్లో తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. కొందరు డ్రైవర్లు విధుల్లో ఉండగా మొబైల్ ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రారంభంలో ప్రయోగాత్మకంగా కొన్ని డిపోలను ఎంపిక చేశారు. ఈ విధానాన్ని క్రమంగా అన్ని డిపోల్లో రానున్నాయి. ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

# క్యాతనపల్లి ఎన్నిక సజావుగా జరిగేలా చూడండి: బాల్క సుమన్

**కరీంనగర్, ఏప్రిల్ 4:** క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికార దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. క్యాతనపల్లిలో తమ మీద రాళ్ల దాడి చేశారని మండిపడ్డారు. మంత్రి వివేక్ చెక్ బుక్ తీసుకెళ్లి తమ నేతలను కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 'నన్ను జైలుకు పంపారు.. క్యాతనపల్లిని రావణ కాష్టం చేశారు' అంటూ ఫైర్ అయ్యారు. కౌన్సిలర్లకు మూడు కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారన్నారు. 51 రోజులుగా ఊరికి దూరంగా, పండగలకు దూరంగా ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యన్ని హత్య చేస్తున్నారని విమర్శించారు. క్యాతనపల్లిలో వందల మంది పోలీసులు మోహరించారన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సజావుగా జరిగేలా చూడాలని బాల్క సుమన్ కోరారు. నేడు బీఆర్ఎస్ డే: గంగుల కమలాకర్ప్రజాస్వామ్యాన్ని క్యాతనపల్లి కౌన్సిలర్లు కాపాడారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంత్రి వివేక్ ప్రజాస్వామ్యన్ని కాపాడాలని.. ప్రజల తీర్పును గౌరవించాలని సూచించారు. పోలీసులను పెట్టి అడ్డుకుంటే సహించమని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలు



జరగకుండా వివేక్ చూడాలన్నారు. ఈరోజు బీఆర్ఎస్ డే అని.. మూడు మున్సిపాలిటీలను గెలుచుకుంటామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికపై ఉత్కంఠ. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం బీఆర్ఎస్, సీపీఐ కూటమి - కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. గత అనుభవాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమ య్యారు. దాదాపు 650 మంది పోలీసులతో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఎన్ఎస్ 163యాక్ట్ అమలులో ఉండనుంది. మున్సిపల్ కార్యాల యం వెళ్లే దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.

# సీఎం రేవంత్ ఆదేశాలతోనే కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి

**గజ్వేల్ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కాంగ్రెస్ శ్రేణులు చొచ్చుకెళ్లి దాడి చేయటం, సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అభివర్ణించారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు విఫలమయ్యారని.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఇదంతా జరుగుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో దాడులు పెరిగిపోయాయని మండిపడుతూ.. ఎమ్మెల్యే కార్యాలయంపై ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తారు.'కేసిఆర్ గారి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ గారి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో



జరిగిన దాడి. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బిహార్ గ్యాంగ్‌ను తలపిస్తోంది. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా పాలనలో ప్రజా ప్రతినిధుల పై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియాపై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు. శాంతిభద్రత లను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపో యారా? ఎందుకు అడ్డుకోవడం లేదు ఒకవై పు 'హేట్ స్పీచ్ బిల్' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ.

# ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై ప్రభుత్వం ఫోకస్ - తవ్వకాల కోసం విదేశాల నుంచి ప్రత్యేక పరికరాలు

**హైదరాబాద్ :** ఎస్ఎల్‌బీసీ పనులను వేగవంతం చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రోజుకు పది నుంచి 14 మీటర్ల సొరంగం తవ్వేలా పనులు సాగాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అవసరమైన మరికొన్ని ప్రత్యేక పరికరాలను విదేశాల నుంచి త్వరగా తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తరచూ ఆరా తీస్తుండగా, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తారని చెబుతున్నారు.గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదంతో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో నిలిచిపోయిన పనులు తిరిగి ఈ ఏడాది ప్రారంభమయ్యాయి. అప్పటి వరకు టీబీఎం యంత్రంతో సొరంగం పనులు చేయగా, ప్రమాదంలో యంత్రం దెబ్బ తినడంతో ఆ విధానానికి స్వస్తి పలికారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించి డీబీఎం విధానంలో పనులు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఫాల్ట్



షియర్ జోన్లను నిర్ధారిం చేందుకు జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్‌జీఆర్ఐ) ఆధ్వర్యంలో హెలీ బోర్న్ సర్వే నిర్వహించారు.కాస్త వెనక్కి వెళ్లి - అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం : మిగిలిన సొరంగ మార్గంలో నాలుగు ప్రధాన షియర్ జోన్లను గుర్తించారు. వాటిని దృష్టిలో పెట్టుకొని పనులు సాగిస్తున్నారు. మొత్తం 43 కిలోమీటర్లకు పైగా ఉన్న సొరంగంలో ఇంకా తొమ్మిది కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన పనులు పునః ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం రెండు జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 86 మీటర్లకు పైగా తవ్వకం జరిగింది. ఒకవైపు ఎనిమిదిన్నర మీటర్లు తవ్వగా, మరోవైపు 77 మీటర్లకు పైగా తవ్వారు. ఇన్ లైట్ వైపు నుంచి ప్రమాదం జరిగిన ప్రాంతాని కంటే కాస్త వెనక్కి వెళ్లి, అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం తవ్వుతున్నారు.గుర్రపునాడ ఆకారంలో తవ్వకాలు : ఇప్పటి వరకు సొరంగం వృత్తాకా రంలో పది మీటర్లతో తవ్వగా, ఇప్పుడు గుర్రపు నాడ ఆకారంలో తొమ్మిది మీటర్ల మేర తవ్వుత ున్నారు. దాంతో నీరు తీసుకునే సామర్థ్యంలో ఎలాంటి మార్పు ఉండదని అంటున్నారు. పనులను మరింత వేగవంతం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. గుత్తాదారుపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. అటు విదేశాల నుంచి మరో 3, 4 పరికరాలు రావాల్సి ఉందని, వాటిని వీలైనంత త్వరగా తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అధికారులు చెబుతు న్నారు.త్వరలో రేవంత్? రెడ్డి సమీక్ష : రోజుకు పది నుంచి 14 మీటర్ల వరకు సొరంగం తవ్వకం జరిగేలా చూడాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని భావిస్తున్నారు. పనుల పురోగతిపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, అవసరమైన ఆదేశాలు ఇస్తున్నారు. ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక పర్యవేక్షక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటి, రెండు రోజుల్లో ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించి, కొన్ని నిర్ణయాలు తీసుకుంటారని అంటున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాజెక్టుకు రూ. 800 కోట్లు కేటాయించారు. 2028 జూన్ నాటికి పనులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది.

# క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకున్న బీఆర్ఎస్-సీపీఐ కూటమి

**మంచిర్యాల జిల్లా:** క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ - సీపిఐ కూటమి దక్కించు కుంది. 51 రోజుల ఉత్కంఠకు తెరదించుతూ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ - 17వ వార్డు అభ్యర్థి గొడిసెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. 22వ వార్డు సీపిఐ అభ్యర్థి మిట్టపల్లి సరితను వైస్ ఛైర్మన్ పదవి వరించింది. క్యాతనపల్లిలో మొత్తం 22 స్థానాలకు గానూ 14 స్థానాలలో బీఆర్ఎస్ - సీపిఐ సభ్యులు గెలిచారు. ఏడింటిని కాంగ్రెస్ గెలుచుకుంది. ఇప్పటికే 2 సార్లు వాయిదా పడ్డ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు హైకోర్టు ఆదేశాలతో అధికారులు ఇవాళ ఏర్పాట్లు చేశారు. డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో నలుగురు ఏసీపీలు, ఇద్దరు సీఐలు, 27 మంది ఎస్ఐలతో పాటు మొత్తం 650 మంది పోలీసులతో బందోబస్తు చేపట్టారు.గతంలో ఎందుకు వాయిదా పడిదంటే : క్యాతనపల్లి పురపాలక ఎన్నిక గతంలో రెండు సార్లు వాయిదా పడింది. కోరం సరిపడా సభ్యులు లేనందున ఫిబ్రవరి 17న




ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణతో ఎన్నిక ప్రక్రియ పూర్తి కాలేదు. ఎన్నిక సమయంలో రెండు పార్టీల సభ్యులు పరస్పరం కుర్చీలు విసురుకోవటం మహిళా అభ్యర్థులని తోసేయటంతో సమావేశంలో గందరగోళం ఏర్పడింది. దీంతో సరిగ్గా పాలకవర్గం ఎన్నిక జరిగిపోతుంద నుకునే క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు తమపై దౌర్జన్యం చేశారని ఆరోపిస్తూ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ సహ కాంగ్రెస్ సభ్యులంతా హాలోనుంచి బయటికి వెళ్లిపోయారు. దీంతో ఉన్నతాధికారులు సూచనలకు మేరకు ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.మంత్రి కాన్వాయ్‌పై రాళ్ల దాడి : ఆ రోజు ఉదయం బీఆర్ఎస్, సీపీఐ సభ్యులతో కలిసి మున్సిపల్? కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ఎమ్మెల్యే కొవ్వ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్?లను పోలీసులు క్యాతనపల్లి ఫ్లైఓవర్ వద్ద అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ అభ్యర్థులను మున్సిపల్ కార్యాలయానికి ఎస్కార్ట్? చేసి తీసుకెళ్లారు. వీరితో పాటు పార్టీ కార్యకర్తలు అక్కడే ఉన్న మంత్రి వివేక్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్ అటువైపుగా వెళ్తుండగా ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు పోటీ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు మంత్రి కాన్వాయ్‌పై రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఓ పోలీస్? కానిస్టేబుల్, ఇద్దరు కాంగ్రెస్ నాయకులకు తీవ్ర గాయలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. దీంతో పదేళ్లపాటు ప్రజా ప్రతిని ధిగా పనిచేసిన సుమన్ ఈ ఎన్నికల్లో తాను ఓడిపోయానన్న కక్షతో ఇలాంటి దాడులు చేస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు.

# కొత్త నందికొండలో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజా మద్దతు




**నల్లగొండ జిల్లా :** మిర్యాలగూడ మండలంలోని కొత్త నందికొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోంది. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాటం మల్లికార్జున, మధు రాథోడ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు ,తిప్పన విజయసింహ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, మరలా అదే ప్రభుత్వం రావాలని కోరుకుంటూ వీరంతా స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రమావత్ రమేశ్, రమావత్ సత్యం, రామావత్ మైగ్య, రామావత్ శివ, రామావత్ రవి, హనుమంతు, రామావత్ నాగ, రామావత్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జడ్పీటీసీ ఆంగోతు హతిరాం నాయక్, దున్దిగాల అంజయ్య, ముత్యాలు, అమరావతి సైదులు, చౌగాని భిక్షం గౌడ్, కొర్ర చిన్న నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛన్ డబ్బుల కోసం వృద్ధుల రాస్తారోకో

**నారాయణపేట :** వారం రోజులుగా పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న తమకు పింఛన్ డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కంసాన్ పల్లి గ్రామానికి ( చెందిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మండల కేంద్రంలో రోడ్డుపై రాస్తారోకో ) నిర్వహించారు. హైదరాబాద్ నారాయణపేట ప్రాంతాలకు వెళ్తున్న బస్సులను అడ్డుకొని నిరసన తెలిపారు. వరలక్ష్మి అనే మహిళ పింఛను ఇచ్చేంత వరకు కదిలేది లేదని బస్సు ఎదుట బైటాయించింది. విషయం తెలుసుకున్న ఏఎస్సై ముస్తాక్ అలీ సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకో విరమించాలని కోరారు. పెన్షన్‌దారులను బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వద్దకు తీసుకువెళ్లి మాట్లాడించారు. ఎందుకు పెన్షన్ ఇవ్వడం లేదంటూ ఆరా తీశారు. కంసాన్‌పల్లి గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతినెలా తమ గ్రామానికి వచ్చి పింఛన్లు ఇచ్చేవారని, కాని



కొన్ని నెలలుగా తాము మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చి పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా పింఛన్లు ఇవ్వడం లేదని పోలీసులతోనూ పోస్ట్ మాస్టర్‌తోనూ వాగ్వాదానికి దిగారు. పోస్ట్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పది రోజుల నుంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని 60 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశామని నగదు కొరత వల్ల ఇంకా 40 శాతం మందికి పెన్షన్లు ఇవ్వలేదని వివరించారు. పింఛన్లు పంపిణీలో జాప్యం జరుగుతుందని ఇందులో తమ నిర్లక్ష్యం ఏ మాత్రం లేదని వివరించారు.

# ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక వాయిదా.. బీజేపీ, బీఆర్ఎస్ సీరియస్

**నిర్మల్ జిల్లా:** జిల్లాలో ఉత్కంఠ రేపిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడంపై బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహించారు. ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలోనే బైఠాయించి ఆందోళనకు దిగారు. బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి సరిపడా కోరం ఉన్నప్పటికీ.. ఎన్నికను అధికారులు వాయిదా వేయడంపై మండిపడుతున్నారు. దీంతో ఆగ్రహించిన ఇరుపార్టీల కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. వారికి మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జాన్సన్ నాయక్ ఆందోళనలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వచ్చి ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికను నిర్వహించాలని, లేదంటే చనిపోయే వరకూ ఇక్కడే కూర్చుంటామని వారు తేల్చి చెప్పారు.




అలా కాకుంటే హైదరాబాద్ ఎన్నికల సంఘం వద్ద ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సభ్యులకు అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నిక ఎలా వాయిదా వేస్తారని కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ నిరసన కారణంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఖానాపూర్ 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బొప్పారావు సత్యవతి కళ్లు తిరిగి పడిపోయారు. ఆమెను తోటి కౌన్సిలర్లు అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా పడినప్పటికీ నేడు మరో రెండు మున్సిపాలిటీలకు ఎన్నికలు సజావుగా జరిగాయి. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్- సీపీఐ కూటమి దక్కించుకుంది. చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ గుడిసెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్‌పర్సన్‌గా సీపీఐ అభ్యర్థి సరిత ఏకగ్రీవం అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేకపోవడంతో ఎన్నికకు దూరంగా ఉంది. అలాగే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్, బీజేపీ కైవసం చేసుకున్నాయి. చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ అభ్యర్థి శ్యామల ఎన్నికయ్యారు.

## అమరావతిపై జగన్‌కు కక్ష, అసూయ పోలేదు: ఎంపీ అప్పలనాయుడు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లుపై అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపాయని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు) తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు సమయం ఇవ్వలేదని అనడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. దేశంలో గల 11 పార్టీల సభ్యులు లోక్‌సభ, రాజ్యసభలో రాజ ధాని అమరావతి బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపారన్నారు. ?వైసీపీ నాయకులు మాత్రం లోక్‌సభ, రాజ్యసభలో రాజధాని అమరావతి బిల్లును వ్యతిరేకించి సభ నుంచి వాకౌట్ చేసి, ఇప్పుడు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ మండిపడ్డారు. ?యావత్ దేశమంతా కూడా అమరావతిని గొప్ప నగరంగా నిర్మించగలరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై నమ్మకంతో పార్లమెంట్‌లో మద్దతు తెలిపారన్నారు ఎంపీ. కులం, మతం, పార్టీలకు అతీతంగా పార్లమె ంట్‌లో మద్దతు తెలిపితే.. జగన్ మోహన్ రెడ్డి టీం మాత్రం అమరావతిని వ్యతిరేకించి, ఈ రోజు సమయం ఇవ్వలేదని కొత్త పల్లవిని పాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ?అమరావతిపై జగన్ మోహన్ రెడ్డి, టీమ్‌కు ఇంకా కక్ష, అసూయ పోలేదని విమర్శించారు. గత ఐదేళ్లు అమరావతిని నాశనం చేయాలని ప్రయత్నం చేసిన వారికి ఇంకా బుద్ధి మారలేదన్నారు.?140 కోట్ల దేశ ప్రజల తరుపున పార్లమెంట్ సభ్యులు లోక్‌సభ, రాజ్యసభలో సుదీర్ఘంగా చర్చించారని ఎంపీ తెలిపారు. రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని అసూయతో వ్యతిరేకించి, బిల్లు ఆమోదం పొందుతున్న సమయంలో జగన్ మోహన్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి 'మావిగన్' అనే కొత్త పేరుతో మరో మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ?గత ఐదేళ్లు ఆయన ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరిట మోసం చేసినట్టే, ప్రాంతాల మధ్య విభేదాలను సృష్టించే ప్రయత్నం చేసినట్టే.. ఇప్పుడు కూడా అదే డ్రామా మొదలెట్టారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శలు గుప్పించారు.

## సీఎం పర్యటన.. ఆ ప్రాంత ప్రజల్లో చిగురిస్తున్న కొత్త ఆశలు

**నెల్లూరు జిల్లా :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరులో సీఎం చంద్రబాబు పర్యటనపై ఏమని చర్చలు సాగుతున్నాయి? ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయా? మెట్టప్రాంతం ఒకేసారిగా ఎలా అభివృద్ధి చెందుతోంది? జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కాకర్ల గురించి ఉదయగిరి వాసులు ఏమంటున్నారు? ఆసక్తికర అంశాలతో ప్రత్యేక కథనం మీకోసం. .మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో దశాబ్దాల కాలంగా తాగు, సాగునీటి సమస్యలు ఉన్నాయి. సువిశాలమైన భూములు ఉన్నప్పటికీ నీరనేది లేక పంటలు పండవు. అయిదు, ఆరు వందల అడుగుల లోతున బోర్లు వేసినా నీళ్లు పడేవి కావు. వేసవిలో తాగునీటి కష్టాలు చెప్పేవికావు. రోడ్డు మార్గాలు ఉండవు. విసిరేసినట్టు అక్కడో ఊరు, అక్కడో ఊరు. ఊళ్లకి ఊళ్ల జనం పనుల కోసం వలసలు వెళుతుంటారు. ఆ క్రమంలో.. అభివృద్ధి అనేది కేవలం పట్టణాలు, నగరాలకే పరిమితం కాకూడదు... అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని కూటమి ప్రభుత్వం డిసైడ్ అయింది. ఇటీవల చంద్రబాబు వింజమూరులో పర్యటించారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ వింజమూరు దాహార్తి తీర్చాలని భావించారు. నేతలతో చర్చించారు. చెత్తచెదారాలతో ఓ వైపు డంపింగ్ యార్డుని.. మరో వైపు ముళ్లకంప చెట్లు, నల్లతుమ్మ చెట్లతో కళావిహీనంగా కనిపించే.. వింజమూరు చెరువుని శుభ్రం



చేయించారు. ఐకమత్యంతో అందరూ కలిసికట్టుగా పనిచేశారు. చెరువుని చూడచక్కగా తీర్చిదిద్దారు. రోడ్లు వెడల్పు చేశారు. పార్కు ఏర్పాటు చేసి, ఓ పర్యాటక ప్రాంతంగా మార్చారు.చంద్రబాబు హెలికాప్టర్ దిగి, చెరువుని చూస్తూ ప్రజావేదిక వద్దకి వచ్చారు. గతంలో జన్మభూమి పేరుతో చెరువులని అభివృద్ధి చేసిన విషయాలని గుర్తు తెచ్చుకున్నారు. మీరు నీటికోసం ఎంత కష్టపడుతున్నారో నాకు తెలుసు.. వింజమూరు చెరువుని అద్భుతంగా చేశారు. ఇప్పుడే హామీ ఇస్తున్నా.. రూ.35కోట్లు నిధులు కేటాయిస్తున్నా.. ఆరు నెలల్లో వింజమూరు చెరువు సోమశిల నీటితో నింపుతాం.. అంటూ హామీ ఇచ్చారు. అంతే.. చంద్రబాబు ఏమి హామీ ఇస్తారో? నీటి కష్టాలు తీరుస్తారో? లేదో?.. అనుకుంటూ మారుమూల కుగ్రామాల నుంచి తరలివచ్చిన వేలాది మంది ఆనందానికి హద్దు లేదు. ఒక్కసారిగా ప్రజావేదిక కరతాళ ధ్వనుల తో హోరెత్తింది. చంద్రబాబు ఓ గొప్ప పనిచేశా డని ఉదయగిరి వాసులు చర్చిస్తున్నారు. రాజోలు నుంచి వింజమూరుకి సోమశిల జలాలు వస్తే.. నడిమధ్యన మరో 15 గ్రామాలకి నీటి కష్టాలు తీరుతాయి. గోదావరి పుష్కరాలలోపు పోలవరం ప్రారంభిస్తామనే హామీ ఆనందాన్ని ఇస్తుంది. గోదావరి జలాలు కృష్ణానదికి తెచ్చి.. కృష్ణా జలాలని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ ప్రాంతాలకి తీసుకువెళ్లే మార్గం సుగమం అవుతుంది. ఉదయగిరి పల్లెలకీ నీటి కొరత తీరే అవకాశాలు కనిపిస్తున్నాయని చర్చలు సాగుతున్నాయి.ఉదయగిరికి ప్రస్తుతం కావలి – సీతారామపురం, ఏర్పేడు – నకిరికల్లు, అద్దంకి – పోరుమామిళ్ల, అద్దంకి – బెంగుళూరు పారిశ్రామికవేత్తలు ఉదయగిరి వైపు చూస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు వచ్చాయి. వాటి స్థాపనకి భూ సేకరణ జరుగుతుంది. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కాకర్ల భూసేకరణ త్వరగా జరిగి, వీలైనంత త్వరగా పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు కృషి చేస్తున్నారు. అవి ఏర్పాటైతే, వాటికి అనుబంధంగా కొన్ని, ఇతర పరిశ్రమలు మరికొన్ని వచ్చే అవకాశాలు ఉన్నాయి. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే పనులూ పూర్తవుతున్నాయి.చంద్రబాబు తన పర్యటనలో నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. గ్రూపులు పక్కన పెట్టాలని.. అందరూ కలిసి ఐకమత్యంగా ఉండాలని.. సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. ఐకమత్యంగా ఉంటేనే, ఉదయగిరిని అభివృద్ధి చేయగలరని సూచించారు.ఉదయగిరిలో వైసీపీ కనుమరుగు అవుతుంది. గత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి శాంతమ్మ ఎన్నికలకి ముందే టీడీపీలో చేరారు. గత ఎన్నికల్లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి వైసీపీ నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన గ్రామాల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. గత ఎన్నికల ప్రచారాల్లోనే చాలా గ్రామాల ప్రజలు మీరు ఏమి చేశారంటూ రాజగోపాల్ రెడ్డిని నిలదీశారు. ఉన్న కొద్ది మంది నేతలు, శ్రేణులు సైలెంట్ అయ్యారు.కూటమి ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో.. ఉదయగిరిపై దృష్టిసారిస్తే.. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే వీలుంది. కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా.. నీటి కష్టాలు తీరుస్తుందని, పరిశ్రమలు తెస్తుందని, అభివృద్ధి చేస్తుందని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు ఇదే నిఎంత వరకు కొనసాగిస్తారో.. చూడాలి..!

## కుట్రతోనే తెరపైకి మావిగన్ పేరు.. జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు సీరియస్

**అమరావతి, ఏప్రిల్ 4:** వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడుతీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిపై వైసీపీకి ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఇది ఒక ఇంటి వ్యవహారం కాదని.. చంద్రబాబు నాయుడు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. అందరినీ సంప్రదించి అమరావతిని నిర్ణయించారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని విడదీసిన సమయంలో కాంగ్రెస్ నేతలు అందరూ ఉన్నారని.. ఇప్పుడు వారంతా వైసీపీలో ఉన్నారని తెలిపారు. ఉత్తరాంధ్రకు చెందిన వైసీపీ నేత బొత్స సత్యనారాయణ కూడా ఉన్నారని చెప్పారు. ఆ రోజు ఫలానా ప్రాంతం రాజధాని అని ఎందుకు నిర్ణయించలేదని మంత్రి ప్రశ్నించారు.2014 ఎన్నికల్లో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడిని ప్రజలు గెలిపించారని మంత్రి తెలిపారు. అమరావతి నిర్ణయానికి ఆ రోజు అందరూ కలిసి మద్దతు ఇచ్చారని.. జగన్ మోహన్ రెడ్డి కూడా సమర్థించారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ గెలిస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ప్రజలు ఒక్క ఛాన్స్



అని జగన్‌కు మద్దతు ఇచ్చారని మంత్రి అన్నారు. కానీ జగన్ ఎలా వ్యవహరించారో ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. రాజధానిపై కక్ష కట్టి నాశనం చేశారని మండిపడ్డారు. అమరావతిని స్మశానం, ఎడారి అని అన్నారని.. కులం రంగు పూసి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అధికారం కోసం దేనికైనా తెగిస్తారని మంత్రి వ్యాఖ్యానించారు.
మూడు రాజధానుల పేరు చెప్పి ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించారని మంత్రి ఆరోపించారు. ఒక్క అమరావతే కాదని.. అన్ని జిల్లాలను అభివృద్ధి చేసే ప్రణాళిక చంద్రబాబు రూపొందించారని వివరించారు. జగన్‌కు విశ్వసనీయత ఎక్కడుందని ప్రశ్నించారు. రాజధాని అంశంపై తొమ్మిది సార్లు మాట మార్చిన జగన్‌కు విశ్వసనీయత ఎక్కడుందన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. దేశంలోని అన్ని పార్టీలు అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లును సమర్థించగా వైసీపీ మాత్రం వాకౌట్ చేసిందని అచ్చెన్నాయుడు విమర్శించారు.వైసీపీ నేతలకు రాష్ట్రంలో ఉండే అర్హత ఉందా అని మంత్రి ప్రశ్నించారు. కుట్రతోనే జగన్ మావిగన్ పేరు తీసుకొచ్చి అమరావతి ఆనందాన్ని డైవర్ట్ చేయాలని చూశారని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి తిరగబడాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి చంద్రబాబు ఏమీ చేయలేరని జగన్ అనుకున్నారని తెలిపారు. రాజధాని ఒక్కరోజులో అయ్యేది కాదని.. నిరంతరం అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్నట్లే అమరావతి కూడా అలానే అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు వివరించారన్నారు. మావిగన్‌పై జగన్ తన నాయకులను పిలిపించి అడిగితే అసలు రంగు బయటపడుతుందన్నారు. 2019లో చేసిన తప్పు మళ్లీ చేయమని, ఈ సారి చేసిన అభివృద్ధిని ప్రజల దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## రాజమండ్రిలో మరోసారి బయటపడ్డ పాల కల్తీ

**రాజమండ్రి, ఏప్రిల్ 4:** రాజమండ్రిలో మరో సారి పాలలో కల్తీ బయటపడింది. ఆహార పరిర క్షణ అధికారులు 190 పాల నమూనాలను సేకరించి లాబరేటరీలకు పంపించారు. అందు లో 9 నమూనాల్లో కల్తీ ఉన్నట్టు నిర్ధారణ అయి ంది. 9 మంది వ్యాపారుల వద్ద సేకరించిన పాలల్లో డిటర్జెంట్, యూరియా, పిండి పదా ర్థాలు కలిపినట్టు ల్యాబ్ నివేదికలు వెల్లడించాయి. ఇప్పటికే రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 16 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవక ముందే మరోసారి ఇలాంటి కల్తీ బయటపడటం స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది.ఫిబ్రవరి 16న జరిగిన కల్తీ పాల ఘటనలో 20 మంది కిడ్నీ సంబంధిత అనూరియా వ్యాధికి గురైన విషయం తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు చిన్నారులు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పాల కల్తీని అరికట్టడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ



స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు ఒక్క ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది. ఆహార కల్తీ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పందించారు. లైసెన్స్ లేకుండా పాల విక్రయాలు చేస్తే ఐదు లక్షల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

## జగన్ మావిగన్ వ్యాఖ్యలపై ఎంపీ శివనాథ్ రియాక్షన్



**ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 4:** మాజీ సీఎం, వైసీపీ అధినేత నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మావిగన్ వ్యాఖ్యలపై ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఓ కామెడీ పీస్ జగన్ మోహన్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ రాష్ట్రానికైనా రాజధాని అంటే ఒక మహత్తర ప్రదేశమన్నారు. జగన్ రాజధానిని కామెడీ పీస్‌గా మార్చారంటూ మండిపడ్డారు. మావిగన్ అంటూ నోటికొచ్చినట్లుగా జగన్ మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. ఇటువంటి కామెడీ పీస్‌లు రాష్ట్ర రాజకీయాలలో పనికిరారన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించడం వైసీపీకి మింగుడు పడటం లేదని అన్నారు.అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందే సమయంలో తాను పార్లమెంట్‌లో సభ్యుడుగా ఉన్నందుకు ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నట్లు ఎంపీ తెలిపారు. అమరావతి శాశ్వత రాజధాని అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్, వైసీపీ కామెడీ పీస్‌లు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని దేశంలో అన్ని పార్టీల నాయకులు కొనియాడుతున్నారని తెలిపారు. వైసీపీ వంటి పార్టీ త్వరలో రాష్ట్రంలో కనుమరుగవడం ఖాయమని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

## మరో ఆలోచన లేదు, సస్పెండ్ చేస్తా.. మీరే తేల్చుకోండి'.. చంద్రబాబు సీరియస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ నేతలకు కూడా సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పల్నాడు జిల్లా ఎస్పీ ఆఫీసులో లీగల్ అడ్వైజర్ విషయంలో అరవిందబాబు హంగామా చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఎమ్మెల్యే అరవిందబాబు ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి వివరణ ఇచ్చారు. ఈ నివేదికను చంద్రబాబుకు అందజేశారు. ఈ క్రమంలో చంద్రబాబు ఘాటుగా స్పందించారు. పార్టీలో కొందరు నేతలు ప్రవర్తించిన తీరు సరిగాలేదని.. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎవరినైనా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు చంద్రబాబు. కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని పణంగా పెట్టేందుకు సిద్ధంగా లేనని తేల్చి చెప్పారు. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే.. మరో ఆలోచన లేకుండా సస్పెండ్ చేస్తానని సీరియస్ అయ్యారు. రాజకీయాల్లో క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారో.. వన్ టైమ్



ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారో.. తేల్చుకోవాలని హెచ్చరించారు.అంతకముందు చదలవాడ అరవిందబాబు ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఎస్పీ ఆఫీస్ ఘటనపై లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. పార్టీ ఆదేశాలు ఉల్లంఘించే ఉద్దేశం లేదని.. అనుకోకుండా ఇదంతా జరిగిందన్నారు నరసరావుపేట ఎమ్మెల్యే. భవిష్యత్‌లో మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటానన్నారు. గతంలో కూడా ఇలాగే ఉద్యోగాలు ఇవ్వాలంటూ అధికారులపై ఒత్తిడి చేసిన విషయాన్ని పల్లా శ్రీనివాసరావు అరవిందబాబు దగ్గర ప్రస్తావించారు. మరోసారి ఇలాంటివి జరిగితే ఊరుకునేది లేదని స్వయంగా చంద్రబాబు మాటగా చెబుతున్నానన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఊరుకునేది లేదన్నారు. అధ్యక్షుడు, ఇన్‌ఛార్జి మంత్రితో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఇటీవల నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు జిల్లా ఎస్పీ ఆఫీసులో హంగామా చేశారు. దాదాపు 10 గంటల పాటూ అక్కడే బైఠాయించారు. పల్నాడు జిల్లా పోలీసు సెల్ న్యాయ సలహాదారు పదవి విషయంలో పట్టుబట్టారు. తాను సూచించిన వ్యక్తి పేరును ఎందుకు ఆమోదించలేదంటూ ప్రశ్నించారు. ఆర్డర్ కాపీ కావాల్సిందేనని పట్టుబట్టి అక్కడే బైఠాయించారు. తాను 8 నెలల క్రితం న్యాయసలహాదారు పదవి కోసం సిఫార్సు చేస్తూ ఎస్పీ కార్యాలయానికి లేఖ పంపానన్నారు. ఇప్పటి వరకు ఎందుకు సంతకం చేయలేదని ప్రశ్నించారు. ఈ అంశాన్ని పరిశీలించి సంతకం చేస్తానని ఎస్పీ చెప్పినా సరే ఎమ్మెల్యే వినలేదు. ఎస్పీ అక్కడి నుంచి వెళ్లొచ్చి ఆ లేఖపై సంతకం చేసి డీజీ ఆఫీసుకు పంపారు. అయినా అరవిందబాబు అక్కడే ఉన్నారు.. నియామకంపై ఉత్తర్వులు ఇవ్వాల్సిందేనన్నారు. 10 గంటల హైడ్రామా తర్వాత ఆయన అక్కడి నుంచి వెళ్లారు. ఈ క్రమంలో టీడీపీ అధిష్టానం సీరియస్‌గా స్పందించింది.. వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

## వైసీపీ కుట్రలు సహించం.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తాం

**అమరావతి:** వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేసి తీరుతామని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైసీపీ కుట్రలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ నేతలు ఏం చేసినా సరే ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ మోహన్ రెడ్డి వరకూ మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.నాడు తీరప్రాంత భూములను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాల్పులు జరిపి మరీ బలవంతంగా లాక్కుంటే.. జీవో 217తో జగన్ మత్స్యకారుల పొట్టకొట్టాడని మంత్రి కొల్లు ఆరోపించారు. తాజాగా పెట్టుబడుల్ని అడ్డుకుంటూ మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు. పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం చూడలేమన్నట్లు ఆ పార్టీ నేతల తీరు ఉందని మంత్రి ఆగ్రహించారు.

## మావిగన్ ట్రోలింగ్ చూసైనా బుద్ధి తెచ్చుకోవాలి: మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి, ఏప్రిల్ 4:** మావిగన్ విషయంలో ప్రజలు చేస్తున్న ట్రోలింగ్ చూసైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకుల వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో గత కొన్నాళుగా సాగుతున్న సందిగ్ధతకు తెరపడిందని.. అమరావతే రాష్ట్ర శాశ్వత రాజధాని అయిందని తెలిపారు. రాజధాని అమరావతిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గతంలోనే అసెంబ్లీ వేదికగా తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించారని గుర్తు చేశారు.కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. 'పార్లమెంట్‌లో రాజధానిపై చట్టం ఆమోదం పొందిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తమ అభిప్రాయాన్ని ట్వీట్ ద్వారా పంచుకున్నారు. అమరావతి విషయంలో వైసీపీ నేతలు తమ అక్కసు వెళ్లబోసుకుంటున్నారు. అందుకే ఇప్పటికీ అర్థం లేని విమర్శలు చేస్తున్నారు. అమరావతికి ప్రజల మద్దతు ఉంది. మావిగన్ విషయంలో ప్రజలు చేస్తున్న ట్రోలింగ్ చూసైనా వైసీపీ నేతల బుద్ధి తెచ్చుకోవాలి'.. అని అన్నారు.సినిమా పరిశ్రమకు అండగా కూటమి ప్రభుత్వం..సినీ పరిశ్రమ అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో సినిమా షూటింగ్స్ నిర్వహించుకోవడానికి అవసరమైన అన్ని అనుమతులనూ ప్రభుత్వం సులభతరం చేస్తోంది. అంతేకాదు, ఏపీని షూటింగ్ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. చిత్ర పరిశ్రమల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని.. సినిమా టికెట్ల ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. సినిమా రంగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది' అని అన్నారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111